నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
సోమవారం | 28 ఏప్రిల్ 2025







# చమర్తి వైపు తెలుగు తమ్ముళ్ళ చూపు

## -చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట రాజంపేట తెలుగు తమ్ముళ్లు

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వైపు రాజంపేట తెలుగు తమ్ముళ్ళ చూపు పడింది. ఇన్నాళ్లు అయోమయంలో ఉన్న కార్యకర్తలు నిరంతరం ప్రజలలో ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న చమర్తి వైపే మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం చమర్తి కి మద్దతుగా భారీగా తెలుగు తమ్ముళ్లు ఆయన కార్యాలయంలో నిరంతరం కలుస్తుండడంతో ఇన్నాళ్లకు రాజంపేటలో కార్యకర్తల కష్టాలు తీరే సమయం ఆసన్నమయ్యింది అని పలువురు చర్చించుకుంటున్నారు. ఆదివారం రాజంపేట టిడిపి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువా కప్పి వెంకట రాజంపేటకు చెందిన తెలుగు తమ్ముళ్లు సన్మానించారు. అనంతరం వారు గ్రామ సమస్యలు పలు విషయాలపై చమర్తి దృష్టికి తేవడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి మిగతా 2లో



# ఫీల్డ్ అసిస్టెంటా.. ఫీల్డ్ పొలిటీషనా...

## ఇష్టారాజ్యంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్

- రాజకీయ కార్యక్రమాలలో ప్రత్యక్ష జోక్యం
- ఎక్కడ కార్యక్రమం జరిగిన ఆయనే ముందుంటాడు
- అధికారులు చోద్యం చూస్తుంటారు
- అధికార పార్టీ నాయకులకు సలాం చేస్తే నిబంధనలు ఉండవ్
- వేరే వాళ్ళు చేస్తే మాత్రం ఎక్కడలేని అధికారం



మనం చేస్తే సంసారం, ఎదుటి వాళ్లుచేస్తే వ్యభిచారం అన్నట్లు, అధికార పార్టీ నాయకులకు సేవలు చేస్తే వారు ఎటువంటి అధికారులైనా ఉత్తములు వారిపై ఎటువంటి చర్యలు ఉండవు. అదే మనకు నచ్చని వారైతే మాత్రం గత ప్రభుత్వంలో ఎక్కడన్నా బ్యానర్లు వేసిన, మిగతా 2లో



# బిందు తుంపర సేద్యం,,, రైతన్నకు సిరుల భాగ్యం,,

- ౮౦ శాతం రాయితీతో అన్నదాతలకు బిందు, తుంపర సేద్య పరికరాలు
- వర్షాభావ స్థితిలో బిందు సేద్యంతో సమర్ధ నీటి యాజమాన్యం
- జిల్లాలో ఈ ఏడాది 14 వేల హెక్టార్లలో డ్రిప్ పరికరాలు ఏర్పాటు లక్ష్యం
- రైతన్నల ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత







**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**
సాంప్రదాయ వ్యవసాయ పద్ధతిలో నేలపై నీటిని పారించి సాగు చేయడం వల్ల.. నీటి వృధాతోపాటు కలుపు మొక్కలు పెరగడం, ఎరువులు వృధా కావడం, కూలీల ఖర్చు కలిసి తడిసి మోపెడవుతూ ఉంటాయి. వ్యవసాయంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రైతులు కూడా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని బిందు తుంపర పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకోవచ్చు. అంతేకాక ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి పరిస్థితులలో సాగునీరు సద్వినియోగానికి బిందు సేద్యం ఒక్కటే రైతులకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గము. దీన్ని దృష్టిలో ఉంచుకున్న రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి కీలకమని గుర్తించి బిందు తుంపర సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో సూక్ష్మ నీటి సాగు పద్ధతులైన బిందు తుంపర సేద్యం అమలు పరచడానికి 14000 హెక్టార్లు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించడం జరిగింది. ముఖ్యంగా టమోటా, బొప్పాయి, మామిడి మరియు అన్ని రకాల కూరగాయ పంటలు, అరటి, మిగతా 2లో

# పి.సురేంద్ర యాదవ్ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేనా...!



- బీసీలను ఏకతాటిపైకి తీసుకు రావడంలో క్రియాశీలక పాత్ర
- వైసిపి అరాచకాలపై అలుపెరగని పోరాటం
- టిడిపి జిల్లా బీసీ విభాగం బలోపేతానికి నిర్విరామ కృషి

**కురబలకోట,మేజర్ న్యూస్ :** 2019 నుండి 2024 వరకు వైఎస్ఆర్సిపి అరాచకాలపై అలుపెరుగ నిపోరాటం పోరాటం చేసి,తప్పుడు కేసులు,దాడులు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలబడి 2024 ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీలలో బీసీలను ఏకతాటిపైకి తెచ్చి జిల్లాలో కూటమి అభ్యర్థుల గెలుపులో టిడిపి రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ క్రియాశీలక పాత్ర పోషించారనడంలో అతిశయోక్తి లేదు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. ముఖ్యంగా రెండు ప్రచార రథాలను ఏర్పాటు చేసి పార్లమెంట్ పరిధిలో ఆరు నియోజకవర్గాల్లోని ప్రతి మండలంలో జయహో బీసీ సదస్సులు విజయవంతంగా నిర్వహించి టిడిపి శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఆర్.టీ.ఎస్ మిగతా 2లో



## చమర్తి వైపు తెలుగు తమ్ముళ్ళ చూపు,,

**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడుతూ వెంకట రాజంపేటలో పలు సమస్యలపై సానుకూలంగా స్పందించి పలు అభివృద్ధి పనులకు తప్పని సరిగా అండగా ఉంటానని,గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గీతాంజలి రమణ, సుధాకర్, రాజంపేట రూరల్ టిడిపి ఉపాధ్యక్షుడు, సతీష్ రాజు, వరదయ్య, అడ్వకేట్ వెంకటస్వామి, మురళి, నరసయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## పి.సురేంద్ర యాదవ్ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేనా...!



**(మొదటి పేజీ తరువాయి)**ట్రైనరుగా బాధ్యతలు అప్పగించగా టీడిపి నాయకులు,కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.వైకాపా బీసీ వ్యతిరేక విధానాలను బలంగా తీసుకెళ్లి,బీసీలను టిడిపికి చేరువ చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారన్నారు.అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించి తంబళ్లపల్లి నియోజకవర్గంలో పార్టీకి ఊపిరిపోశారు.అప్పట్లో చంద్రబాబు నాయుడు పర్యటన,మంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర దిగ్విజయం కావడంలో తనవంతు కృషి చేశారు. టిడిపిలో చురుకుగా ఉన్నాడనే అక్కసుతో వైసిపి నాయకులు పోలీసులు అండతో అనేక అక్రమ కేసులు బనాయించాలని,వ్యాపార మూలాలను దెబ్బతీసినప్పటికి ఆయన వెనక్కి తగ్గలేదు.2024లో తంబళ్లపల్లి టిడిపి ఎమ్మెల్యే ఆశించినప్పటికీ సామాజిక సమీకరణాలలో ఆయనకు దక్కలేదు.అప్పటి అధికార వైకాపా పార్టీతోపాటు సొంత పార్టీ నేతలతో అవమానాలు ఎదుర్కొన్నాడు.ఇటీవల జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి అంగళ్లు నుండి హార్సిలీ హిల్స్ వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబు,జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఫోటోలతో కూడిన బ్యానర్లు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఓర్చుకోలేని కొందరు వాటిని రాత్రికి,రాత్రే ధ్వంసం చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిణామాలను అధిష్టానం పరిగణలోకి తీసుకొని పార్టీ అభ్యున్నతి కోసం సర్వస్వం ఫణంగా పెట్టిన పి.సురేంద్ర యాదవ్ కు మంచి నామినేటెడ్ పదవి కేటాయించి ఆయన కష్టానికి గుర్తింపు నివ్వాలని పలువురు టిడిపి బీసీ విభాగం నాయకులు అభిప్రాయపడుతున్నారు.




## ఫీల్డ్ అసిస్టెంటా,,, ఫీల్డ్ పొలిటిషనా,,,

**(మొదటి పేజీ తరువాయి) ఎవరైనా కంప్లైంట్ ఇస్తే చాలు, వెంటనే చర్యలు తీసుకోమని ఏకంగా ప్రజాప్రతినిది తో పాటు అందరూ పెదరాయుడు తీర్పులిస్తూ పెద్ద హంగామా చేసేవారే. మరి వారు చేస్తే వ్యభిచారం అయినప్పుడు తమ దగ్గర చేసేవారు సంసారులు ఎలా అవుతారో అర్థం కాని విషయంగా మారిందని ప్రజల కోడైకూస్తున్నారు.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

ఆయన ఒక ఫీల్డ్ అసిస్టెంట్, అయితే ఫీల్డ్ అసిస్టెంట్ పని కంటే ఫీల్డ్ పొలిటిషన్ గా పెత్తనాలు కొనసాగిస్తుంటారు. ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని ఎలాగోలా సంపాదించారు. అయితే ఉపాధి హామీలో కూలీలకు సేవ చేయాల్సిన ఆయన తమ గ్రామంలోకి వచ్చే పొలిటిషన్లకు సేవ చేసేందుకే అధిక భాగం సమయం కేటాయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతకీ విషయం ఏమిటంటే రెడ్డిపల్లి గ్రామపంచాయతీ నందు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉన్న పోలి ప్రేమకుమార్ ఒక పార్టీకి అనుకూలముగా వ్యవహరిస్తున్నారని, రాజకీయ పార్టీ మీటింగులకు జన సమీకరణలో భాగంగా ఉపాధిహామీ కూలీలను తీసుకోని వెళ్తున్నారని జోరుగా ఆరోపణలు వస్తున్నాయి. ఏప్రిల్ 25 వ తేదీన రెడ్డిపల్లి గ్రామంలో అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధి పాల్గొన్న రోడ్డు ఓపెనింగ్ కి పని పెట్టకుండా ఉపాధిహామీ కూలీలని మీటింగ్ కి తీసుకొచ్చాడనే విమర్శలు వస్తున్నాయి. మరి రోడ్డు ప్రారంభ వేడుకలలో పాల్గొన్న ఉపాధి కూలీలు, పనికి ఆహార పథకం కింద పనికి వచ్చినట్టు మాస్టర్ వేసాడనే ఆరోపణలు వస్తున్నాయి ఏమి. రెడ్డిపల్లి పంచాయతీ నందు గ్రామాలలో ఒక పార్టీ కి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారనీ, ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఒక రాజకీయపార్టీ నాయకులతో పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం ఏమిటని,ఇప్పటికే ఉపాధిలో జిమ్మిక్కులతో అధికారుల నుండి మెమో ఇవ్వడం జరిగినది అని, రాజకీయ పలుకుబడితో ఫీల్డ్ అసిస్టెంట్ తెచ్చుకున్నాను నన్ను ఎవరు ఏమి చేయలేరు అని చెప్తుండడం చూస్తుంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. మరి మండల స్థాయి



అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు నాయకులు ఏదైనా చెబితే వెంటనే వారికి మెమోలు ఇవ్వడం, తాత్కాలిక రిమూవ్ ఆర్డర్ ఇవ్వడం లాంటివి చేస్తున్న జిల్లా అధికారులు మరి బహిరంగంగా రాజకీయ కార్యక్రమాలలో పాల్గొంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వారిపై కూడా ఇలాగే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మరి పార్టీ అండదండలు ఉంటే ఏమైనా చేయొచ్చు అనుకుంటే మాత్రం భవిష్యత్తులో అధికారులతో పనే ఉండదు. కేవలం ఉత్సవ విగ్రహాలల వ్యవహరిస్తూ ఒక్కొక్కరికి ఒక్కొక్క విధానాన్ని పాటిస్తే మాత్రం ఉన్నతాధికారులపై కూడా నమ్మకం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్గా కార్యక్రమాలకు కొనసాగించాలని అలా కాకుండా రాజకీయ నాయకుల వ్యవహరిస్తూ ముందుకు వెళితే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బిందు తుంపర సేద్యం,,,
## రైతన్నకు సిరుల భాగ్యం,,

**(మొదటి పేజీ తరువాయి)**చామంతి లాంటి పంటలు జిల్లాలో విస్తారంగా సాగు చేస్తారు. సమర్థ నీటి యాజమాన్యంతో తక్కువ నీటితో రైతు ఇంట సిరులు కురిపించేలా రాయితీతో బిందు తుంపర సేద్య పరికరాలను కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తోంది. ఈ పరికరాలు అవసరం ఉన్న రైతులు రైతు సేవా కేంద్రాలలో బయోమెట్రిక్ విధానంలో... రైతు ఎంచుకున్న కంపెనీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చును. అదేవిధంగా గతంలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో రాయితీపై సూక్ష్మ నీటిపారుదల పరికరాలు పొంది ఏడు సంవత్సరముల పైబడిన రైతులు కూడా మరలా పూర్తి రాయితీపై మైక్రో ఇరిగేషన్ పరికరాలు పొందవచ్చును. కుటుంబంలో పట్టాదారు కలిగిన ఎడల ప్రతి ఒక్కరికి పూర్తి రాయితీ కల్పించబడును. సులభ పద్ధతిలో వ్యవసాయ చేయడం, తక్కువ ఖర్చు, శ్రమతో ఎక్కువ దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో రైతులు ముందుకు వెళ్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు చేసుకునేందుకు సూక్ష్మ, తుంపర సేద్యం ఎంతో దోహదపడుతుంది. సాగునీటి ఎద్దడి ఉండే మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం ద్వారా రైతులు అధిక లాభాలను అర్జించే అవకాశం ఉంది.

**సూక్ష్మ సేద్య పరికరాల రాయితీ వివరాలు:**

**I. కేటగిరి : ఎస్సీ, ఎస్టీ రైతులు**

2. విస్తీర్ణం (ఎకరాలలో) : ఐదు ఎకరాల లోపు విస్తీర్ణం కలవారు.

3. రాయితీ శాతము: 100 శాతం (6శాతం జీఎస్టీ మాత్రమే కట్టవలెను).

**II. కేటగిరి : ఇతర మధ్య తరగతి రైతులు**

2. విస్తీర్ణం (ఎకరాలలో) : 5 ఎకరాల నుండి 10 ఎకరాల లోపు విస్తీర్ణం కలవారు.

3. రాయితీ శాతము: 90 శాతం.

**III. కేటగిరి : తుంపర సేద్యం**

2. విస్తీర్ణం (ఎకరాలలో) : అన్ని కేటగిరి రైతులు

3. రాయితీ శాతము: 50 శాతం.

**-దరఖాస్తు చేసుకొనుటకు కావలసిన ధృవపత్రాలు**

ఆధార్ కార్డు, 1బి అడంగల్, బ్యాంకు పాస్ పుస్తకం, ఎఫ్ఎంబి, ఎస్సీ ఎస్టీ రైతుల కుల ధ్రువీకరణ పత్రం.

**రైతన్నల చూపు... ప్రత్యామ్నాయ పంటల వైపు**

ఉద్యానవన కూరగాయ పంటలకు పేరుగాంచిన అన్నమయ్య జిల్లాలో అన్నదాతల చూపు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు అధికారులు కృషి చేస్తున్నారు. జిల్లాలోని పిటిఎం మండల పరిసర ప్రాంతాలలో రైతులు సుదీర్ఘకాలం నుంచి టమోటా పంటను వాణిజ్య పంటగా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తూ వస్తున్నారు. టమోటా పంట సాగునకు పెరిగిన పెట్టుబడులు కూలీల కొరత మార్కెట్లలో ధరల నిలకడలేమిటో రైతులు ఎక్కువగా నష్టపోవడం పరిపాటిగా మారింది. ఎకరా టమోటా సాగునకు రమారమి రూ.2 లక్షల వరకు వ్యయం చేయాల్సి వచ్చేది. మార్కెట్లో కనీసం మద్దతు ధర లభించకపోవడం, పెట్టుబడులు రాక రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చేది. అంతేకాక గోరుచుట్టుపై రోకలి పోటు అన్నట్టు మేఘాలు ముఖం చాటేయడం వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటడం క్రమంగా కరువు చాయలు ఏర్పడేవి. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు చేదోడుగా నిలుస్తూ సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా రాయితీతో అందిస్తున్న బిందు తుంపర పరికరాల ద్వారా మేలైన సాగునీటి, ఎరువుల యాజమాన్యం పద్ధతులు పాటించి వర్షాభావ పరిస్థితులను అధిగమించి నాణ్యమైన దిగుబడులు సాధించే అవకాశం ఏర్పడింది. జిల్లా యంత్రాంగం కల్పించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ఇప్పుడిప్పుడే రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ మేరకు రాయితీతో పొందిన సూక్ష్మ సేద్య పరికరాలతో వాణిజ్య పంటలుగా ఉల్లి, అరటి, చామంతి లాంటి పంటలను పండిస్తున్నారు. మార్కెట్లో ధరల హెచ్చుతగ్గులను గమనిస్తూ అవసరమైనచో శీతల గిడ్డంగులలో నిల్వ ఉంచుకుంటున్నారు. అంతేగాక జాతీయ అంతర్జాతీయ మార్కెట్ల ధరలను అనుసరించి లాభాలు ఆర్ధించడానికి కూడా రైతన్నలకు ఆస్కారం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తుండడంతో రైతన్నలలో ఆనందం వెల్లి విరుస్తోంది.

**సమర్థ నీటి యాజమాన్యంతో.. అధిక దిగుబడులు**



నేను టమోటాకు ప్రత్యామ్నాయ పంటగా బంతిపూల సాగును ఎంచుకున్నాను. మ్యారి గోల్డ్ పూల రకాన్ని సుమారు 1.27 ఎకరాలలో సాగు చేశాను. ప్రభుత్వం రాయితీతో ఇచ్చిన బిందు పరికరాలను వాడుతున్నాను. ఇందుకోసం నా వాటాగా రూ.26,282 చెల్లించాను. ప్రభుత్వం నుంచి రూ.1,47,534లను రాయితీ రూపంలో లబ్ధి పొందాను. నాకు 1.27 ఎకరాలకు సుమారు రూ.1.22 లక్షల పెట్టుబడి ఖర్చుతో 8 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. గతంలో నీటిపారుదల ద్వారా ఇదే విస్తీర్ణంలో ఐదు మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చేది. బిందు సేద్యం ద్వారా ప్రస్తుతం అధిక దిగుబడి వచ్చింది. పూలను అమ్మగా మొత్తంగా రూ.2.40 లక్షలు వచ్చాయి. ఇందులో పెట్టుబడి ఖర్చులు పోగా రూ.1.18 లక్షల ఆదాయం వచ్చింది. సూక్ష్మ నీటి సాగు అధికారుల సూచనలు సలహాలు పాటించడం, పథకాలను సద్వినియోగం చేసుకోవడం వల్లనే ఈరోజు నేను మంచి దిగుబడులు పొందాను.

– **టి. గిరిధర్ రెడ్డి,** మేడికుర్తి గ్రామం, కలికిరి మండలం.

**అధిక దిగుబడితో... ఆర్థిక స్థిరత్వం**



బిందు సేద్యం ద్వారా 3.50 ఎకరాలలో అరటి జి9 టిష్యూ కల్చర్ పంటను సాగు చేశాను. ఇందుకు రూ.3.90 లక్షలు ఖర్చు చేశాను. సూక్ష్మ నీటి సాగు అధికారుల సూచనల మేరకు మేలైన బిందు నీటి సేద్యం, ఎరువు యాజమాన్య పద్ధతులు పాటించి 87.50 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. పంట దిగుబడి అమ్మగా మొత్తంగా రూ.12.25లక్షలు వచ్చింది, పెట్టుబడి ఖర్చులు పోగా రూ.8.35 లక్షల ఆదాయం వచ్చింది. ప్రభుత్వం రాయితీతో ఇచ్చిన బిందు పరికరాలను సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడులు పొంది ఆర్థిక స్థిరత్వాన్ని పొందాను. ఇందుకు అధికారులు, ప్రభుత్వానికి ధన్యవాదాలు.

– **పండేటి మహేష్,** సున్నపురాళ్లపల్లి గ్రామం, ఎర్రగుంట కోట, ఓబులవారిపల్లి మండలం.

**రాయితీతో... రైతన్నకు చేయూత**



రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా 90 శాతం రాయితీతో బిందు తుంపర పరికరాలను రైతులకు అందిస్తోంది. తద్వారా రైతన్నల ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. జిల్లాలో ఈ ఏడాది 14 వేల హెక్టార్లలో బిందు తుంపర సేద్య పరికరాలు అమర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. వర్షాభావ ప్రాంతాలలో ఉద్యాన కూరగాయల పంటల సాగులో సమర్ధ సాగునీటి యాజమాన్యానికి ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. రైతులకు పంటల పెట్టుబడి తగ్గి నాణ్యమైన ఎరువుల యాజమాన్యంతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులు పొందుతున్నారు. అంతేగాక ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించడం జరిగింది.

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



# నిర్లక్ష్యానికి ప్రతీక రోడ్ల భవనాల శాఖ

కలెక్టర్ గారు రోడ్ల భవనాల శాఖ పనితీరును మెరుగుపరచండి - విన్నవించుకుంటున్న మండల ప్రజలు



**చిట్వేలు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల వ్యాప్తంగా రోడ్ల భవనాల శాఖ పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నాయి సమస్యలు ఉన్నా కూడా పట్టించుకునే పాపాన అధికారులు పోవడం లేదు ముఖ్యంగా రోడ్ల పనితీరు బాగా లేకపోతే ప్రమాదాలు ఎక్కువ జరుగుతాయి అనే విషయం వారికి తెలియకపోవడం దారుణం కలెక్టర్ గారు చిట్వేలి మండలంలో రోడ్ల భవనాల శాఖ పై మీలాంటి అధికారులు జోక్యం చేసుకుని చర్యలు తీసుకుంటేతప్ప వారిలో కదలిక కనబడడం లేదు అనేకసార్లు పత్రికల్లో వార్తలు వస్తున్నప్పటికీ నవ్విపోదురు గాక నాకేంటి అన్న రీతిలో వారు ఉన్నారు కానీ సమస్యలను పరిష్కరించడానికి కనీసం ప్రయత్నం కూడా చేయలేదు వారు పరిష్కరించాలంటే ఏదైనా ప్రమాదం జరగాలనా! అధికారులు ఉన్నది ప్రజలకు పని చేయడానికి కానీ ఇక్కడ అసలు శాఖాధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు చర్చించుకుంటున్నారు మండల వ్యాప్తంగా సమస్యలుఎక్కువగానే ఉన్నాయి అనుంపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు వేశారు కానీ మార్కింగ్ మర్చిపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతూ ఉన్నప్పటికీ వారు పట్టించుకోకపోవడం బాధాకరం చిట్వేలి పాత చర్చికి దగ్గరలో ఓ వృక్షం ఎండిపోయి ప్రమాదం పొంచి ఉన్న ప్రమాదం జరగనీ గానినీ అన్నారీతిలో ఉన్నారే గాని ఆ చెట్టును తొలగిస్తాము అన్న పాపాన పోలేదు అలాగే చూచికబోర్డులుపూర్తిగా తీగలతో అల్లుకుపోయి ఉన్నప్పటికీ కూడా సూచిక బోర్డులను కూడాకనీసంకనబడేవిధంగా చేయకపోవడం అధికారుల పనితీరును అంచనా వేయవచ్చు దేవ మాచుపల్లి నుండి మాలమర పురం వెళ్లే రహదారి పనులు కూడా ఆలస్యం కావడం అక్కడ ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బంది పడుతున్నారు తక్షణమే ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని రోడ్ల భవనాల శాఖ పనితీరు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు



# వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిరు సత్కారం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూర్ స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలో ఈరోజు ఆర్యవైశ్య విద్యార్థులలో ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం మరియు పదవ తరగతిలో 2025 సంవత్సరం నందు జరిగినటువంటి పరీక్షల్లో 90% పైన మార్కులతో పాసైనటువంటి 15 మంది విద్యార్థులకు వారి యొక్క తల్లిదండ్రుల సమక్షంలో వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ రైల్వేకోడూరు ఆధ్వర్యంలో మన వాసవిమాత కొలువైన బాలాలయం నందు ఆదివారం సాయంత్రం 6 గంటలకు విద్యార్థులకు బహుమతిగా మెమొంటోలు మరియు వారి తల్లిదండ్రులకు చిరు సన్మానం చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఆర్య వైశ్యులు మరియు వాసవి క్లబ్ వనితా క్లబ్ కుటుంబ సభ్యులందరూ హాజరై మన ఆర్యవైశ్య పిల్లలకు మన అందరి యొక్క ఆశీర్వాదం అందించి వారిని ముందు ముందు ఇంకా మంచి మార్కులతో అభివృద్ధి చెందాలని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము.



# ఖత్న కార్యక్రమంలో పాల్గొన్న చమర్తి



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం మన్నూరు నందు ఎన్ వి ఆర్ కళ్యాణ మండపం నందు సద్దాం మరియు రియాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖత్న కార్యక్రమం లో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం చిన్నారులను ఆయన ఆశీర్వదించారు.



# సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి పిలుపు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి పిలుపునిచ్చారు. మదనపల్లి పట్టణానికి చెందిన బాబు సురేష్ నాయుడు కుమారుడు షణ్ముఖ సిద్ధా నాయుడు పుట్టినప్పటినుంచి నేడు ఏడవ జన్మదిన వరకు ప్రతి సంవత్సరం చిన్నారి పుట్టినరోజు వేడుకలు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.అదేవిధంగా ఆదివారం రాటకొండ బాబు రెడ్డి సమక్షంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో అన్నదాన వితరణ చేసి పిల్లలు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల యొక్క యోగక్షేమాలు తెలుసుకొని భవిష్యత్తులో కూడా తమ సహాయ, సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు.ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఎంపీ ఆనందన్,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు,జనరల్ సెక్రెటరీ కవిత రాణిలు రాటకొండ బాబు రెడ్డిని శాలుతో సన్మానించి,జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాటకొండ బాబు రెడ్డి, రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి,సురేష్ బాబు నాయుడు వారి కుటుంబసభ్యులు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబంది పాల్గొన్నారు.

# 40 కుటుంబాల గిరిజనులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో చేరిక

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) పుల్లంపేటమండలఅధ్యక్షులు, వెంకటరమణ, మండల కార్యదర్శి కృష్ణవేణి ఆధ్వర్యంలో కరింపాక రాశి పల్లి గిరిజనలు 40 కుటుంబాలు వారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండుగోల మణి చేతల మీదుగా తీసుకొని సిపిఐ పార్టీలో చేరడం జరిగినది, ఈ సందర్భంగా పండు గోల మణి మాట్లాడుతూ మన రాష్ట్రంలో లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ఇంతవరకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి చేసింది ఏమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు , మండలంలో ఉన్న దళిత, గిరిజనులకు చెందవలసిన ప్రభుత్వ బంజర భూములు వందలాది ఎకరాలు అన్యాక్రాంతమై అగ్రకులాల వారి కనుసైకిల్లో ఉన్నాయని, ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ బంజరు భూములు నిరుపేదలకు దక్కాలంటే నిరుపేదలంతా దండుగా కలిసి ఎర్రజెండా చేతపట్టి రెవెన్యూ కార్యాలయం ఎదుట పోరాటాలకు సిద్ధం కావాలన్నారు, మే నెల మూడవ తేదీ నుండి రైల్వేకోడూరు నియోజకవర్గంలో వందలాదిమంది భూమిలేని నిరుపేద బడుగు బలహీన వర్గాలతో కలిసి భూ పోరాటాలకు కంకణం కడుతున్నామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల కార్యదర్శి మల్లిక వెంకట్ రమణ, పుల్లంపేట మండలంగౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు సుబ్బనరసమ్మ, కళావతి, నరసమ్మ, ఈశ్వరయ్య, గంగాధర్, చంద్ర, మధు, హరికృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన మృతులకు అంత్యక్రియలు పూర్తి

బాధిత కుటుంబాలకు అండగా టిడిపి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువు పంచాయతీ ద్వారకానగర్ కు చెందిన వారు శనివారం నీట మునిగి మృతిచెందినవారికిఆదివారం అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. బాధిత కుటుంబానికి తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు బాధితులకు తక్షణ సహాయం గాను 30,000/- రూపాయలు అందజేశారు.బాధితకుటుంబానికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ త్యాగరాజు, విశ్వనాథరెడ్డి, భజంత్రీ రామాంజులు, శ్రీనాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నగేష్ రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అత్యుత్తమ సేవా సంస్థ లయన్స్ క్లబ్




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316 జె మూడవ క్యాబినెట్ మీటింగ్ ఆదివారం రాజంపేటలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గౌతమ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నెల్లూరు జిల్లా, అనంతపూర్ జిల్లా, కర్నూలు జిల్లా, కడప జిల్లా లైయన్స్ ముఖ్య ప్రతినిధులు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల్లో లక్షల కొద్ది సభ్యులతో వేలకొద్దీ క్లబ్బులతో ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ప్రతి నిమిషం సేవ చేస్తున్న ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అని, అటువంటి క్లబ్బుల్లో సభ్యులుగా ఉండడం మనకందరికీ గర్వకారణమని, ప్రజలకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా ఆపద వచ్చిన లయన్స్ క్లబ్ ముందుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ వన్ గోపాలకృష్ణ, డిస్టిక్ గవర్నర్ 2 విరూపాక్ష రెడ్డి, ఎలక్ట్ గవర్నర్ వైవి రావు , రీజన్ చైర్మన్ సంభావ వెంకటరమణ, జోన్ చైర్మన్ సుబ్రమణ్యం రాజు ,డిస్ట్రిక్ట్ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు, క్లబ్ ప్రెసిడెంట్ నరసింహ రాజు, కార్యదర్శి పి సంతోష్, కోశాధికారి నరసింహ, క్లబ్ సభ్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, డాక్టర్ బాలరాజు, నాశరుద్దీన్, విజయ్ కుమార్ రాజు, రామచంద్ర రాజు, దండే రవికుమార్, పెనిగలు పాటి చంద్ర నాయుడు, హరినాథ్ రెడ్డి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించినందుకు గాను లయన్స్ గవర్నర్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడుకి ప్రత్యేక బహుమతి బహుకరించారు.




# వెంకట్రామారాజును పరామర్శించిన మానవత వ్యవస్థాపకులు యన్ రామచంద్ర రెడ్డి



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** రాయచోటి మున్సిపల్ పరిధిలోని కలెక్టరేట్ కార్యా లయం సమీపం రాజీవ్ స్వగృహాలో నివాసం ఉన్నటువంటి విశ్రాంతి ఉద్యోగి, మానవతా సభ్యులు వెంకటరామరాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు మానవతా ప్రధాన సభ్యులు నరసింహారెడ్డి వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి గారికి తెలియజేయడం జరిగింది. తక్షణమే స్పందించిన ఆయన రాయచోటి మానవతాఅధ్యక్షులుగాండ్లపెంట ఖాదర్బాషా, సెక్రెటరీ అంకం జయచంద్ర రెడ్డి, చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి, కన్వీనర్ వెంకటరామిరెడ్డి (బాబు ) నరసింహ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, అస్రఫ్ అలీ ఇతరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య క్షేమాలనుఅడిగి తెలుసుకు న్నారు. అనారోగ్య బారిన పడిన వారిని భయపడాల్సిన అవసరంలేదని మానవతా కుటుంబ సభ్యులు ప్రతిఒక్కరు అందుబాటులో ఉండి కావలసిన సహాయ సహకారాలు అందజేస్తారని వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మాక్ పాలీ సెట్



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నాడు మాక్ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్షను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. శివ శంకర్ మరియు విశిష్ట అతిథిగా డాక్టర్ కె. తులసి కృష్ణ హాజరయ్యారు . ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ ,ఏకాగ్రత ,పట్టుదల కనపరిచి కోర్సు మొదటి సంవత్సరము నుండి ప్రణాళికను సిద్ధం చేసుకుని అకడమిక్ అంశాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగంలో మారుతున్న మార్పులను గమనిస్తూ అన్ని అంశాల యందు మెలకువలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి కృష్ణ మాట్లాడుతూ మాక్ ప్రవేశ పరీక్షల ద్వారా విద్యార్థులకు సమయ నిర్వహణ, ఆత్మవిశ్వాసం అప్పులు గుర్తించడానికి అభిప్రాయపడ్డారు. మాక్ పరీక్షలు విద్యార్థులకు అసలైన పరీక్ష వాతావరణాన్ని అనుభవించే అవకాశం కల్పిస్తాయని,ప్రశ్నల నమూనా, సమయం కేటాయింపు, మరియు తమ సన్నద్ధత స్థాయిని అంచనా వేయడంలో ఇవి ఎంతో ఉపయుక్తం అని వివరించారు. విద్యార్థి తన బలాలు, బలహీనతలు తెలుసుకోవడానికి మాక్ పరీక్షలు మంచి అవకాశాన్ని అందిస్తాయని దీనివల్ల ఎక్కడ తక్కువగా ప్రాక్టీస్ చేయాలో, ఏ అంశం పట్ల మరింత శ్రద్ధ చూపించాలో స్పష్టంగా తెలుసుకోగలుగుతామని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పరిసర ప్రాంతాలైన లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లి,చిన్నమండెం ,సుండుపల్లి ,మరియు గాలివీడు ప్రాంతాల నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, నిర్వహించిన మాక్ పాలీ సెట్ ప్రవేశ పరీక్షకు 384 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మాక్ పాలీ సెట్ కు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పిస్తూ శాస్త్ర ,సాంకేతిక రంగం భవిష్యత్తును శాసిస్తుందని, పాలిటెక్నిక్ కోర్సు ఎంచుకున్న , విద్యార్థులకు అపార ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ నందు కంప్యూటర్ సైన్స్,ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ,మెకానికల్ మరియు సివిల్ విభాగాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పాలీసెట్ ప్రవేశ పరీక్ష యందు అర్హత పొందిన ప్రతి విద్యార్థికి కళాశాల ఫీజు ప్రభుత్వమే భరిస్తుందని, అకడమిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ యందు ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ, అర్థమెటిక్ ,రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఈ సెట్ కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలియ జేశారు. మొబైల్ వినియోగం మరియు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ,పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాలిటెక్నిక్ అడ్మిషన్ మరియు కోర్సు తదితర అంశాలపై వివిధ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మాక్ పాలీసెట్ నందు ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకుఆకర్షణీయమైనబహుమతులుజ్ఞాపికలను బహుకరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి . బాలాజీ , వివిధ విభాగాలఅధిపతులు,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యలకు కోడూరు క్రైస్తవుల నిరసన




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఇటీవలజమ్మూఅండ్ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడులలో భారతీయులు 27 మంది చనిపోవడం పట్ల రైల్వే కోడూరు ఎస్ ఏ ఎల్ ఎల్సి చర్చి సంఘస్తులు పట్టణంలోని టోల్గేట్ వద్ద గాంధీ బొమ్మ సమీపంలో ఆదివారం మౌన నిరసనను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఇమ్మానుయేల్ బాబు మాట్లాడుతూ టూరిస్టులు వెళ్లిన ప్రాంతంలో ఉగ్రవాదులు దాడులు చేయడం హేయమైన చర్యా అని ప్రతి దేశము ఉగ్రవాదాన్ని అణిచివేయాలని కోరుతున్నదని ఆయన అన్నారు.ప్రజలపట్లఉగ్రవాదులు కిరాతకంగా ప్రవర్తించడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు పాలెం భాను, ప్రకాష్, చౌడవరం విజయభాస్కర్, తిప్పన సాల్మన్, ప్రభాకర్, పుష్ప రాజ్ తో పాటు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన కాలగంగమ్మ తిరుణాల

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన శ్రీ బందారుపల్లి కాల గంగమ్మ అమ్మవారి వార్షిక తిరుణాల ఆదివారం ఘనంగా ముగిసింది ఆదివారం ఉదయం నుండే భక్తులు మల్కాట్ పల్లి తదితర గ్రామాల నుండి భక్తులు అమ్మవారికి జంతువుబలులు ఇచ్చేందుకు బోనాలు నెత్తిన పెట్టుకొని గ్రామ వీధుల గుండా ఆలయానికి చేరుకోవడం జరిగింది ఈ ఉత్సవంలో భాగంగాఅన్నమయ్యకలక్షేత్రంభజన మండలి జిల్లా అధ్యక్షుడు సాంబ శివ ఆధ్వర్యంలో కోలాటకార్యక్రమాలునిర్వహించారు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించేందుకు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి ఆలయ పూజారి నాగరాజుఅభిషేకపూజలుచేశారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# మోడీ పాలనలో భారత్ శక్తివంత దేశంగా ముందుకు





**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** భారత్ బలీయమైన దేశంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎదిగిందనీ బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తెలియజేశారు. ఆదివారంప్రతి నాల్గోవ ఆదివారం ప్రధాని నిర్వహించే మన్‌కి బాత్‌లో భాగంగా పుల్లంపేట మండలం గోళ్లవారి పల్లి నందు బిజెపి సీనియర్ నాయకుడు సూరేపల్లి వెంకటేష్ నాయకత్వంలో గ్రామస్థులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశం అంతరిక్ష ప్రయోగాలు చేయడంలో కొత్త పుంతలు తొక్కడమే కాకుండా , ప్రవేటు సంస్థలకు అవకాశం కల్పిస్తున్నదని , తల్లి పేరుతో చెట్లు విరివిగా నాటి వేడి తీవ్రత తగ్గించాలని ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ సందేశం మన అందరం పాటించాలని, వికసిత్ భారత్ నందు మనం భాగస్వామ్యం అవ్వాలని , నేడు దృఢంగా ఎదిగిన దేశాన్ని చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మనోహర్ , శ్రీనివాసులు, కిరణ్, శివ , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమానవ సౌభ్రాతృత్వమే ఏసుక్రీస్తు బోధనల సారాంశం

– వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమద్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు బోధనలు పాటిస్తే ప్రపంచమంతా శాంతి కుసుమాలు విరబూస్తాయని,ప్రజలపై ఏసుప్రభువు దీవెనలు మెండుగా వుంటాయని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.క్రిస్టియన్ల ప్రార్థనలకు పవిత్రమైన ఆదివారం పురస్కరించుకొని రామారావు కాలనీ షాలేం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు.చర్చి పాస్టర్ సామ్సన్ ఆత్మీయ ఆహ్వానం మేరకు చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఆదివారం జరిగిన ప్రార్థన వేడుకలకు పెద్ద సంఖ్యలో క్రిస్టియన్ సోదర,సోదరీమణులు హాజరయ్యారు.ప్రార్థనలకు హాజరైన వారందరిని నిస్సార్ అహమ్మద్ ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో అందరూ నడవాలని ఆకాంక్షించారు.మతం పేరుతో జరుగే నరమేధం ప్రజల మధ్య వైషమ్యాలు పెంచి మనుషులను దూరం చేస్తుందని పేర్కొన్నారు.పెహల్గాం దాడిలో చనిపోయిన అమాయక ప్రజల రోదనలు ఇప్పటికీ మనం వింటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిఒక్కరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, ప్రజల మధ్య మత విద్వేషాలు వద్దని కోరారు.ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళి శాంతికి చూపేదారులని కీర్తించారు.ప్రజలపై ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరుగట్టువారిపల్లెశీలంరమేష్,అనంతమునిశేఖర్, నర్సింహులు,3వవార్డునూర్,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,గ్రానైట్ మహేష్, సాదిక్,యూనస్,చరణ్,కో-ఆప్షన్ మెంబర్ శారద రెడ్డి,నాగమణి, క్రైస్తవ సోదర,సోదరీమణులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీని నమ్ముకున్న వాళ్లకి ప్రాధాన్యత ఎక్కడ?

కస్తూరితో భేటీ అయిన పుల్లంపేట మండల టిడిపి ముఖ్య నాయకులు





**రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, రైల్వే కోడూరు మాజీ టిడిపి ఇన్చార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు తో పుల్లంపేట మండల టిడిపి ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు భేటీ అయ్యారు. పుల్లంపేట మండలంలోని ఎదుర్కొంటున్న పలు సమస్యలను, అదేవిధంగా గత ఐదేళ్ల రాక్షస పాలనలో కష్టపడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ, పార్టీని నమ్ముకుని, పార్టీకి పనిచేసిన వారికి కాకుండా సొంత ప్రయోజనాల కోసం సొంత వారికి న్యాయం చేసేలా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ కొరకు కష్టపడిన ప్రతికార్యకర్తనాకుగుర్తున్నారనీ,జగన్‌రెడ్డి రాక్షస పాలనలో మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కొరకు ఎండనక, వాననక, తెలుగుదేశం పార్టీ ఆదేశించినటువంటిప్రతికార్యక్రమంతూచాతప్పకుండావిజయవంతం చేయడం జరిగినదనీ, అయితే మీలాంటి నిజాయితీ గల కార్యకర్తలకు ఇప్పుడు న్యాయం జరగడం లేదని చెప్పడం చాలా బాధాకరమని అన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త ఎవరు అధైర్య పడొద్దు నేనున్నానంటూ భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే కష్టపడ్డ కార్యకర్తల కష్టానికి ఫలితందక్కేలాచర్యలుఉంటాయని,తెలుగుదేశంపార్టీకార్యకర్తలపార్టీఅని కార్యకర్తకు అన్యాయం జరిగితే అది పార్టీకి జరిగినట్లేనని ఆయన తెలియజేశారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కస్తూరి పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు



**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలంలోని కటికంవారిపల్లి గ్రామ0 తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి కృష్ణయ్య ఆహ్వానం మేరకు ఈ రోజు కటికంవారిపల్లి బలిజపల్లి నందు జరిగిన జాతర సందర్భంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యక నిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు,ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాధ నాయుడు తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు , యూనిట్ ఇంచార్జ్ పల్లా నారాయణ, మాజీ జెడ్పిటిసి నాయుడోరి రమణ, క్లస్టర్ ఇంచార్జ్ కాకర్ల రెడ్డయ్య, మాజీ సర్పంచ్ ముక్కర శంకరయ్య, దళిత నాయకులు అద్భుత్ కుమార్ ,రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి కస్తూరి శ్రీధర్, కస్తూరి శివ, చిన్నవోరంపోడు రమేష్ మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగినది.

# ధాత్రి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం

– డాక్టర్ స్వాతి చక్రపాణిని ప్రశంసించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ధాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా డాక్టర్ స్వాతి చక్రపాణి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసించారు.ఆదివారం తిరుపతి రోడ్డులోని శ్రీరాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ నందు హైదరాబాద్ సమారిటర్న్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆర్థిక సహకారంతో నిర్వహించబడుతున్న 6 అక్షరధాత్రి సెంటర్ల ద్వారా విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో అక్షర ఉత్సవం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ సేవ చేయాలనే కాకుండా డాక్టర్ స్వాతి చక్రపాణి ధాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేశారని,ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని మహిళా సాధికారతకు కుట్టుమిషన్లు,అల్లికలలో శిక్షణ ఇస్తూ అక్షర ధాత్రి సెంటర్లు ఏర్పాటుచేసి నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ విద్యను అందిస్తూ,ఆనంద నిలయం ఏర్పాటు చేసి వృద్ధుల పాలన,పాలన చూస్తూ సేవలకు సరైన నిర్వచనం చెబుతున్నారన్నారు.నిస్వార్థమైన సేవలందిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ధాత్రి ఫౌండేషన్ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నారని ఇది తనకు ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు.భవిష్యత్తులో ధాత్రి ఫౌండేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ,సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు.తమ ఆహ్వానం మేరకు అక్షర ఉత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని డాక్టర్ స్వాతి చక్రపాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా రాటకొండ వరప్రసాద్,రామ్,దామోదర్ సీనియర్ సైంటిస్ట్ సెంట్రల్ సిల్క్ బోర్డ్ డాక్టర్ దీప,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,గీత,వైద్యం వైదేహి,సమారీటాన్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు,అక్షరధాత్రి టీచర్స్,ధాత్రి ఫౌండేషన్ సభ్యులు,చక్రపాణి,ఆరు అక్షరధాత్రి సెంటర్స్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి ఎస్ మహేంద్ర

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ ను ఆదివారం మదనపల్లె డిఎస్పి ఎస్ మహేంద్ర ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ క్రైమ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై నిఘాపెంచి, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జూదాలు, కోడి పందాలు, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యంపై ఉక్కుపాదంమోపాలన్నారు.మహిళాసంరక్షణ, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మారుమూల గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు స్థానిక మహిళా పోలీసుల సహకారం తో అరికట్టడానికికృషిచేయాలన్నారు. వేసవి దృశ్య ప్రజల సంచారం ఉండే చోటు చలివేంద్రంఏర్పాటుచేయాలనిసూచించారు. పోలీస్ స్టేషన్ నుఆశ్రయిం చే చిన్నపాటితగాదాలనుసామరస్యంగాపరిష్కరించాలనితెలిపారు.పోలీస్ స్టేష న్లో పచ్చదనంపెంపు పై ఎస్సై తో పాటు సిబ్బందిని ప్రశంసించారు. ఆయన వెంటఎస్సైలోకేష్‌రెడ్డి,ఏఎస్‌ఐలునజీర్‌బాషా,నర్సింహులుసిబ్బంది పాల్గొన్నారు.



# మంగంపేట ఏపీఎండిసీలో లారీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు డిమాండ్



## ఏపీఎండీసీలో లారీ డ్రైవర్స్‌ని సాటి మనుషులుగా గుర్తించి సమస్యలు పరిష్కరించాలి

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె మండలం, మంగంపేట, ఏపీ ఎంపీసీలో, వెరైటీస్ డిస్పాచ్, లారీ డ్రైవర్లు ఓనర్ల సమస్యలు, పరిష్కరించాలని, ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ సభ్యులు వైబి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ, ఏపీఎండిసి బరైటీస్ ప్రాజెక్టులో, డిస్పాచ్ లో, 250 టిప్పర్లు, 400 మంది పైగా డ్రైవర్లు, ఓనర్లు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీళ్లు కూడా, డ్రైవర్లకు ఏర్పాటు చేయలేద న్నారు, రోడ్డు వెడల్పు లేక, యాక్సిడెంట్లు అవుతున్నాయి అన్నారు. వే బ్రిడ్జి వద్ద, రోడ్డు గుంతలమయం వలన బండి కటింగ్ కాక, ప్రమోదల గురవుతున్నారు అన్నారు. అనేకసార్లు, డ్రైవర్ నాయకులు, సిపిఓ, అధికారుల దృష్టికి, తీసుకెళ్లినా పట్టించుకోలేదని, ఇది సరైనది కాదని, డ్రైవర్లు ఓనర్లు, సంక్షేమ చూడాల్సిన బాధ్యత, ప్రిన్సిపల్ ఎంప్లాయ్‌గాసిపిఓదేఅనిచెప్పారు. పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడలు, మార్చ డం, అన్యాయమన్నారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ నూతన యాక్ట్ ప్రకారం, 10 సంవత్సరాలు జైలు శిక్ష, 10 లక్షలు జరిమానా, విధించే చట్టం తీసుకోవడం దుర్మార్గ మన్నారు. ఏ డ్రైవరు, మనుషులు చంపాలని అనుకోరని, ప్రమాదాల కారణం, రోడ్లు సరి లేకపోవడం, బండి కండిషన్లు, కారణమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేకసార్లు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు, విపరీతంగా పెంచి, వాహనదారులకు భారమైందన్నారు. లేబర్ కోడలు రద్దు కోసం, ఎనిమిది గంటల పని కోసం, కనీస వేతనాలకోసం,మేడేనిజయప్రదం చేయాలని పిలుపునిచ్చా రు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఏపీఎం డిసీ సంస్థ డ్రైవర్లకు, ఓనర్లకు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా, ఏపీఎండిసి యాజమాన్యం, ప్రతి ఒక్కరికి, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, తప్పనిసరిగా కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారానికి ఒక రోజు, ఆది వారంవాహనాలుమెయింటెన్స్,చేయించకుండ తోలకాలు పెట్టడం అన్యాయమన్నారు. వేసవిలో, ఎండలకు కనీసం మంచినీళ్లు ఏర్పాటు చేసే బాధ్యత సిపిఓ అదే అన్నారు. మంచినీళ్లు,డ్రైవర్లకు తప్ప, అందరికీ ఇస్తూ వివక్షత చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నీరంపల్లి దేవస్థానం రోడ్ లో, క్యూ లైన్, లైట్లు లేవని, రోడ్డు వెడల్పు లేదని భద్రతా చర్యలు చేపట్టడంలో సిపిఓ పూర్తిగా విఫలమయ్యారన్నారు. వ్యాపారం తప్ప డ్రైవర్ల ఓనర్ల సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు.అనేకసార్లు తమ సమస్యలు చెప్పుకున్న, మాకు సంబంధం లేదు, అని డ్రైవర్ సంఘ నాయకులను బయటికి పొమ్మని బెదిరిం చారన్నారు. కార్మికుల హక్కుల కోసం కుల మతాలు ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రామం జులు మాట్లాడుతూ, 12:30 నుండి ఒకటిన్నర వరకు, భోజన విరామ సమయం ఉండగా, ఇవ్వడం లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం, వసూలు చేస్తున్న డబ్బులు ఏమైనాయని ప్రశ్నించారు. వాహనాల్లోడీజిల్ దొంగతనం జరిగిన, వస్తువులు పోయినా అక్కడ సిపిఓ సెక్యూరిటీ ఫోర్సు బాధ్యత అన్నారు. సెక్యూరిటీ ఫోర్స్ డ్రైవర్లని చులకనగా మాట్లాడటం మానుకోవాలని తెలిపారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శినాగి పోగుపెంచలయ్య, ఏపీఎండీసీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జనరల్ సెక్రెటరీ, పి శ్రీనివాసులు, రామా డ్రైవర్ల సంఘం యూనియన్ నాయకులు, నాగార్జున, మహేంద్ర, సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో డ్రైవర్లు, ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ కళాశాలలో స్వయం సర్టిఫికెట్ కోర్స్ ఆన్ లైన్ పరీక్ష

– అధిక సంఖ్యలో హాజరైన విద్యార్థులు,అధ్యాపకులు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్డ్ లెర్నింగ్ (ఎన్.పీ. టి.ఈ.ఎల్) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ పరీక్షలో శు క్రవారం నుంచి ఆదివారం వరకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించారని,ఈ ఆన్లైన్ పరీక్షకు 3,928 మంది నమోదు చేసుకోగా 3793 మంది మూడురోజుల పాటు హాజ రయినట్లు,135 మంది గైర్హాజరు అయినట్లు ఆయన అన్నారు.వివిధ సబ్జెక్టులలో ఆన్లైన్ పరీక్షలను (ఎన్.పీ.టి.ఈ.ఎల్ ) వారు సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు.ఈ పరీక్షలలో ఉతీర్ణుల యిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్లను (ఎన్.పీ.టి.ఈ.ఎల్) వారు అందజేస్తారని,ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

# మాలల ఆత్మ గౌరవ ఏకీకరణ పై సమావేశం

**పీలేరు మేజర్‌న్యూస్ :** అఖిల భారత మాలసంఘాల జేఏసీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు గుర్రం నారాయణ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా నాయకులు నక్క వెంకటరమణ అధ్యక్షతన మాల మేధావులు, ప్రతినిధులతో ఈ రోజు అత్యవసర రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాలలకు జరుగుతున్నటు వంటి అన్యాయా లను, దాడులు లను, వర్గీకరణ గురించి మాలలు ఏ విధంగా ఎదుర్కోవాలో చర్చించడం జరిగింది. ఇటీవల కాలంలో పిఠాపురం నియోజక వర్గంలోదళితులను ఊరినుంచి బహిస్కరిం చడం చాలా బాధకా రం ఈ కూటమి బ్రభుత్వం వారు బహి ష్కరణ కు గురి అయి నటువంటి దళితులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము.ఈ సమావేశం లో ఐక్యవేదిక రాయలసీమ రీజనల్ కన్వీనర్ చీకటిపల్లి రామాంజులు,గౌరవసలహదారులు గుండ్లూ రు జయ రామ చెంద్రయ్య, జిల్లా నాయ కులు మద్యల రమేష్, మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున, అఖిలభారత మాలసంఘాల జేఏసీ మండల అధ్యక్షులు గుండ్లూరు నాగరాజా, ప్రధానకార్యదర్శి శివ నందన్ మరియు మల్లేపల్లి చెంద్రయ్య, మల్లతోటి నరేష్,గుర్రం లోకానాదం, గుర్రం సురేంద్ర, మరియు రిటైడ్ ఉద్యోగస్తులు మాల మేధాలు పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేతడం జరిగింది.



# భారతదేశ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొడతాం

– సరైన సమయంలో ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధిచెబుతాం – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : భారతదేశ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొడతామని,సరైన సమయంలో ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధిచెబుతామని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ రాష్ట్రం,అనంత నాగ్ జిల్లా,పెహల్గాం పర్యాటక కేంద్రం వద్ద పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడంతో సుమారు 26 మంది ప్రజలు మృతి చెందారని,యావత్ భారతదేశం అంతా ఖండిస్తోందని తెలిపారు.ఈ దాడి తర్వాత సోషల్ మీడియా వేదికగా ముస్లింలను లక్ష్యంగా అనుచిత పోస్టులు పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు.ముస్లింలు భారతదేశంలో అంతర్భాగ మేనని,మత ప్రాతిపదికన దేశం విడిపోతున్న సమయంలో తాము ఇక్కడే ఉంటా మంటూ భారతదేశంపై ప్రేమను చాటుకున్నారన్నారు. అంతేకాకుండా పెహల్గాం నందు ఉగ్రవాదులు దాడులకు తెగబడిన సమయంలో ఓ ముస్లిం యువకుడు తన ప్రాణాలను అడ్డుపెట్టి పర్యాటకులను కాపాడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడులకు తెగబడుతున్నారని గతంలో పార్లమెంటుపై దాడి,ముంబై తాజ్ హోటల్ దాడి,పుల్వామాలో సైనికులపై దాడి చేశారన్నారు.ప్రధాని నరేంద్ర మోడీకి పాక్ ఆక్రమిత కాశ్మీరును స్వాధీనం చేసుకునేందుకు ఇది మంచి అవకాశ మన్నారు.ఉగ్రదాడిపై మదనపల్లి నాయకులు స్పందించలేదనే విమ ర్శలను ఆయన తప్పుపట్టారు.ఈ ఉగ్రదాడిని మదనపల్లి నియోజక వర్గంలోనిప్రతిఒక్కనాయకుడు ఖండిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషాప్రతిఅంశంపైనతక్షణమేస్పందిస్తారని,ఉగ్రదాడిపై కార్యక్రమాలు నిర్వహించాలనితమనుఆదేశించారనిఆయనపేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో రాటకొండ మధుబాబు,పూల మురళి,ఒంటికొండ వెంకటేష్, గండికోట గణేష్ బాబు,రాజన్న,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకలించాలి

– సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ దేశ భద్రతకు ముప్పుగా మారుతున్న ఉగ్రవాదాన్ని మూలాలదాకా అరికట్టాలి మనం ప్రతిఘటిం చకపోతే చేతకాని వాళ్ళలా మిగిలిపోతాం అని ఆమె పేర్కొన్నారు.ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక శక్తి, ప్రపంచంలోనే నాల్గవ అత్యంత శక్తివంతమైన సైనిక శక్తి, 12.48 లక్షల క్రియాశీలక దళాలు. 9.60 లక్షల రిజర్వ్ దళాలు. ఇంత పెద్ద శక్తి అయ్యుండి కూడా మనం దెబ్బలు తింటున్నాం. మన సైనికులు తలుచుకుంటే కేవలం ఒకే ఒక గంటలో మొత్తంపాకిస్తానీ ఆక్రమించగలరు, కాశ్మీర్‌లో ఉగ్రవాదం శాంతికి ప్రధాన ఆటంకంగా మారిందని దీన్ని కూకటి వేళ్లతో సహా పెకలించాల్సిన అవసరం ఉందని సయ్యద్ మెహతాజ్ బేగం పేర్కొన్నారు. దేశ భద్రత, ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన సమయం వచ్చిందన్నారు. శాంతి కోసం సమగ్ర చర్యలు అవసరం: ఉగ్రవాదాన్ని నియంత్రించడమే కాకుండా దానికి బదులు సమగ్ర స్థాయిలో మూలాలపై దాడి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఉగ్ర మూలాల్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు కేంద్రం రాష్ట్రాలు కలసి పనిచేయాలి. ఇది కేవలం భద్రతా వ్యవస్థల పని మాత్రమే కాదు సమాజం అంతా భాగస్వామిగా మారాలి అని ఆమె సూచించారు.యువత దారి తప్పి కూడదు అని అన్నారు.పాకిస్తాన్ ప్రేరిత శక్తులు యువతను తప్పుదారి పట్టించేందుకు పన్నాగాలు పన్నుతున్నాయని ఆమె చెప్పారు. విద్య ఉపాధి అవకాశాల ద్వారా యువతకు మెరుగైన భవిష్యత్తు చూపించాలన్నారు. ముఖ్యంగా ప్రజల మద్దతే ప్రధాన ఆయుధం అని అన్నారు. శాంతికి ప్రజల మద్దతు అతి ముఖ్యమైనది. కాశ్మీర్ ప్రజలు ఉగ్రవాదానికి తలొగ్గకుండా శాంతియుత జీవితానికి పట్టం కడితే, అక్కడ శాశ్వత శాంతి సాధ్యమే అని



సయ్యద్ మెహతాజ్ బేగం స్పష్టం చేశారు.భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు.ఉగ్రవాదుల నిర్మూలన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భద్రతా దళాలకు ఆమె అభినందనలు తెలిపారు. వారికి ప్రతి భారతీయుడి మద్దతు నిలబడాలి అని బేగం హృదయపూర్వకంగా పేర్కొన్నారు.

# మంటలను అదుపులోకి తీసుకొచ్చిన అటవీ శాఖ సిబ్బంది





**సిద్ధవటం మేజర్ న్యూస్** : సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సిద్ధవటం, మద్దూరు, అటవీ బీట్లలో శనివారం రాత్రి అడవికి ఆకతాయిలు నిప్పు పెట్టడంతో అటవీ శాఖ సిబ్బంది ఫారెస్ట్ రేంజ్ అధికారి,కళావతి ఆధ్వర్యంలో బ్లోయర్స్, చెట్ల కొమ్మలు, వాటర్ పంపులు, ఉపయోగించి అడవి ప్రాంతంలో కొండ నిప్పులు అదుపులోకి తీసుకొచ్చారు. ఈసందర్భంగామండలకేంద్రమైనసిద్ధవటంఅటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి ఆదివారం మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ పరిధి సిద్ధవటం మద్దూర్ బీట్ అటవీ ప్రాంతంలో కొంతమంది ఆకతాయిలు నిప్పు పెట్టడంతో కొండ ప్రాంతంలో మంటలు ఎగిసిపడుతున్నట్లు సమాచారం రావడంతో మా సిబ్బంది అప్రమత్తమై అటవీ కొండ ప్రాంతాల్లోఎగిసిపడుతున్న మంటలను వాటర్ పంపులు, చెట్లకొమ్మలు బ్లోయర్స్ ఉపయోగించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారని,వన్యప్రాణుల సంరక్షణ కొరకై,అటవీ కొండ ప్రాంతం పచ్చదనం తోఉండేటట్లు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అటవీ ప్రాంతమైనకొండప్రాంతాలలోకొండకునిప్పుపెట్టడంవల్ల వన్యప్రాణులు అంతరించిపోయే ప్రమాదం ఉందని వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరిబాధ్యతవహించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు సెక్షన్ ఆఫీసర్ సురేష్ బాబు ఎఫ్ బి ఓ లు, పెంచల రెడ్డి, దీపిక,, మధు, ఆది విశ్వనాథ్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, హైమావతి, ఏబీవో నారాయణరెడ్డిఅటవీ సిబ్బంది పాల్గొన్నారు



# అడవి జంతువుల నీటి వసతికై ప్రత్యేక ఏర్పాట్లు



ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధి, గొల్లపల్లి, మద్దూరు, కొండూరు, సిద్ధవటం, ముత్తుకూరు, అటవీ బిట్లు అధిక వేసవి దృష్టిలో పెట్టుకొని వన్యప్రాణులకు త్రాగునీటి కొరకై దాదాపు, 25 సాసర్ తొట్టెల యందు ఫారెస్ట్ రేంజ్ అధికారి, కళావతి ఆధ్వర్యంలో వన్యప్రాణులకు త్రాగునీరు నింపడం జరిగింది.మండల కేంద్రమైన సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఆదివారం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రత దృష్టిలో పెట్టుకొని అదనంగా రాత్రి వేళల్లో కూడావన్యప్రాణుల త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా సాసర్ తొట్లల్లో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, సిద్ధవటం గొల్లపల్లి ముత్తుకూరు, కొండూరు మద్దూరు ఫారెస్ట్ బీట్ లలో నీటి తొట్లు దాదాపు 25 పైగా ఏర్పాటుచేసి వన్యప్రాణులకు త్రాగు నీటి సమస్య రాకుండా ఏర్పాటు చేశామని ఆమె అన్నారు లంకమల్ల అటవీ ప్రాంతంలో అరుదైన వన్యప్రాణులు జీవిస్తున్నాయిని వాటి సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అధిక వేసవి దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లోకి వన్యప్రాణులు సంచరిస్తే ఎటువంటి ప్రాణహాని తలపెట్టకుండా మాకు వెంటనే సమాచారం తెలపాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు



# ఏఐటీయూసీ జిల్లా స్థాయి వర్క్ షాప్ విజయవంతం చేయండి

– మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్లు రద్దుకై ఉద్యమిస్తాం – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మే 10,11వ తేదీల్లో రెండు రోజుల పాటు మదనపల్లెలో జరుగనున్న ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా స్థాయి వర్క్ షాప్ విజయవంతం చేద్దామని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.ఆదివారం బి.కొత్తకోట దిగువ బస్టాండ్ నందు జిల్లా వర్క్ షాప్ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ కు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం,మేధావి వర్గం హాజరవుతారని తెలిపారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులు కాలరాస్తున్నారని పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు రద్దు చేస్తూ కార్మిక వర్గానికి తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.శ్రమ జీవుల వేతనాలను,వారి ఉపాధిని దుర్భర పరిస్థితిల్లోకి నెట్టి కార్పొరేట్ అనుకూల విధానాల అమలును ఈ ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు.రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 35వేలు ఇవ్వాలని దాని అమలుకై కార్మిక వర్గం పోరాటం సాగించాలన్నారు.మే 5న కనీస వేతనం 35వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో జిల్లాలోని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అద్యక్ష కార్యదర్శిలు వేణుగోపాల్ రెడ్డి,సలీం భాషా, ఏఐటీయూసీసీనియర్నాయకుడు షమీవుల్లా,ఏఐటీయూసీ బి.కొత్తకోట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ,శివ కుమార్, సాదిక్, ఆజాద్,వలీ,గౌస్,నాగరాజు,షరీఫ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రించడానికే కార్డెన్ సెర్చ్

– ములకలచెరువు సీఐ లక్ష్మన్న వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు,మదనపల్లి డి.ఎస్.పి ఎస్.మహేంద్రల ఆదేశాల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో ములకలచెరువు సిఐ లక్ష్మన్న ఆధ్వర్యంలో బి.కొత్తకోట పోలీస్ సిబ్బంది,ములకలచెరువు సర్కిల్ సిబ్బందితో కలసి ఆదివారం ఉదయం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు బీసీ కాలనీ నందు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో 31 ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషనుకి తరలించారు.వాటికి సంబంధించిన యజమానులు రికార్డులను చూపించి తీసుకొని వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా సిఐ లక్ష్మన్న మాట్లాడుతూ ఇంటిలోని ప్రతి వాహనానికి రికార్డులు కలిగి ఉండాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఊర్లోకి ప్రవేశిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.అదేవిధంగా నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ద్విచక్ర వాహన దారునికి హెల్మెట్ తప్పనిసరి

ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు



**సిద్ధవటం మేజర్న్యూస్ :** కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్పోస్ట్ వద్ద ఆదివారం ఒంటి మిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబువాహనాలనువిస్తృత తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగాఒంటిమిట్టసర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ధ ధరించాలని అన్నారు అతివేగం ప్రమాదకరమని ప్రతి వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన అన్నారుప్రతివాహనదారుడికిడ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు ఉండాలని ట్రాఫిక్ రూల్స్ అధికమించివాహనాలునడిపితే కఠినమైనచర్యలుతప్పనిఆయన హెచ్చరిం చారు కార్యక్రమంలోస్థానిక పోలీసులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడు గండికోట గణేష్ బాబు

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంటు టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి గండికోట గణేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు ఆదివారం నిమ్మనపల్లె సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ సమక్షంలో కేక్ కట్ చేసి గణేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ బాబు తెలుగుదేశం పార్టీ వీరవిధేయుడు అని కితాబునిచ్చారు.ప్రతిపక్షంలో ఉన్న సమయంలో,పార్టీ కష్టకాలంలో గణేష్ బాబు రాజంపేట పార్లమెంటు టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధిగా సోషల్ మీడియాలో యాక్టివుగా పని చేశాడని,గత వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు నిత్యం చేరవేస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేశాడని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాటకొండ మధుబాబు,సీనియర్ నాయకులు రాజన్న,ఒంటికొండ వెంకటేష్,పూల మురళి, సాగర్,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా పంతగాని దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

- రైల్వే కోడూరులో అన్నదానం - అభిమానుల సంబరాలు



**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:** టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్,ఆయన సతీమణి నీలిమా 23 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ముందుగా పంతగాని దంపతులను అభిమానులు ఘనంగా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైల్వేకోడూరు లో టోల్గేట్ దగ్గర పేదలకు అన్నధానం కార్యక్రమం ను పంతగాని అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ కార్యకర్తగా, రాష్ట్ర నాయకుడిగా, కార్యకర్తల కోసం నిరంతరం పనిచేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పనిచేసే టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, ఆయన జీవిత భాగ స్వామి అన్ని విషయాలలోనూ అండగా ఉంటున్న పంతగాని నీలిమా లు నిండు నూరేళ్లుఆనందంగా ఉండాలని, భవిష్యత్తులో భగవంతుని దయతో, అభిమానుల తోడుతో, తెలుగుదేశంపార్టీలో ఉన్నత స్థితికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నామని, 23 సంవత్సరాల వివాహ జీవితంలో పంతగాని దంపతుల అన్యోన్యానికి భగవంతుని చల్లని చూపులు తోడవాలని వారు ఆకాంక్షించారు.



## బోనమల గ్రామంలో నీటి సమస్యకు చర్యలు


మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం మేజర్ న్యూస్ :** చిన్నమండెం మండలం, బోన మల కష్ప ప్రజల కోరిక మేరకు ఆ గ్రామంలో శాశ్వత నీటి సమస్యకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలంలో పర్యటించిన మంత్రివర్యులకు బోనమల గ్రామ ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సంద ర్భంగా మంత్రిమండిపల్లిరాంప్రసాద్రెడ్డి మాట్లాడు తూ బోనమల గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామానికి శాశ్వత నీటి సమస్య పరిష్కరించి గ్రామంలోకావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. దీంతో బోనముల గ్రామ ప్రజలు మంత్రిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి అన్నిపార్టీలు ఏకం కావాలి

- ఉగ్రనిర్మూలన చర్యలకు వైఎస్ఆర్సిపి సంపూర్ణ మద్దతు - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఉగ్రవాదాన్ని నిర్మూలించుటకు దేశంలోని అన్నిపార్టీలు ఏకం కావాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ రాష్ట్రం,పెహ్లగాం నందు భారతీయ పర్యాటకులపై దాడి ఘటన అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ ఘటనలో కొత్తగా పెళ్లి అయిన వారు,యుక్త వయసులో ఉన్నవారు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఉగ్రనిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకున్నా మాజీ సీఎం జగన్,పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఇకపోతే ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై ఐక్యరాజ్యసమితి కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. ముఖ్యంగా పాకిస్తాన్ దేశంపై ఆంక్షలు కఠినతరం చేయాలన్నారు. భారతదేశంలో హిందూ,ముస్లిం,క్రిస్టియన్ల ఐకమత్యంతో ఉగ్రవాదాన్ని అంతమొందించవచ్చునన్నారు. దేశంలో కుల,మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ఉగ్రవాదులు మన్నాగం పన్ను తున్నార న్నారు. భార తదేశం యొక్క సహనాన్ని చేతగానితనంగా భావించ వద్దన్నారు. భారత సైన్యం ఆగ్రహిస్తే ఉగ్రవాదులకు తిప్పలు తప్పవన్నారు. ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశాలు పునరాలోచించి ప్రపంచశాంతికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.




## ఉద్యాన పంటలపై రైతుల్లో అవగాహన



**సిద్ధవటం,మేజర్ న్యూస్ :** ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ 29నఊటుకూరులో ఉద్యాన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం లో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ కడప జిల్లా ఆధ్వర్యంలో కడప పట్టణం రాయచోటి రోడ్డు లోని మాధవి కన్వెన్షన్ సెంటర్ నందు,మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకుఉద్యాన సమ్మేళనంనిర్వహిస్తున్నటు ్లఆయన అన్నారు ఉద్యాన శాస్త్రవేత్తలతో పంట సాగుపై ప్రసంగాలు, ఉద్యాన రంగంలో ఉన్న వివిధ నిష్ణానులచే రైతులకు సలహాలు ఆధునిక సాంకేతికపై ప్రసంగాలు రైతులు వ్యాపారస్తులు ఎగుమతి మార్కెటింగ్ అను సంధాన వంటి కార్యక్రమాలు ప్రధానంగా చర్చిస్తామని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**